ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

<u>బులెటిన్ నెం. XXXV/37/2024</u>

రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 08.05.2024 (బుధవారం) నుండి 12.05.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన 24గంటలలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 41 నుండి 45 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21 నుండి 30 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23 నుండి 30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు: రాష్ట్రంలోని కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రాష్ట్రంలోని కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 40-50 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రెండవ రోజు: రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

మూడవ రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

నాలుగవ రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

ఐదవ రోజు: రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు

మెరుపులు మరియు ఈదురు గాలుల (గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను.**
- **రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.**
- **కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.**
- **రాబోవు ఐదు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు** వేసవి దుక్కుల వలన భూమి గుల్లభారి నీటి నిల్వ శక్తి పెరుగుతుంది. అందువల్ల అప్రమత్తంగా ఉండి వేసవి జల్లులను ఆసరా చేసుకొని వేసవి దుక్కులను చేసుకోవాలి.
- పండ్ల తోటలలో వేసవి కాలంలో గుంటలు తీసి ఎండకు ఎండ నివ్వాలి. దీనివలన నేలలో ఉన్న పురుగులు వాటి గుడ్లు తెగుళ్ళను కలిగించే శిలీంద్రాలు నశిస్తాయి. ఆ తర్వాత పండ్ల మొక్కలు నాటుకోవటం మంచిది.
- మట్టి నమూనాలను సేకరించి నేల లోని పోషక విలువల సమాచారం కొరకు మట్టి నమూనాలను పరిక్ష చేయించుకోగలరు.
- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును, తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.
- వేసవి జల్లులను ఉపయోగించుకొని రైతులు పచ్చిరొట్ట పైరును (జీలుగ, జనుము) వేసుకోవాలి.

### మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో అక్కడక్కడ పండు ఈగ గమనించడమైనది. నివారణకు పండు ఈగ ఎరలను (2 మీ.లీ. మలాథియాన్ + 2మి.లీ. మిథైల్ యూజినాల్ లీటరు నీటికి కలిపి) ఒక్కొక్క ప్లాస్టిక్ కంటైనర్ లో 200మి.లీ. ఉంచి చెట్టు కొమ్మలకు వ్రేలాడదీయాలి.

### కోళ్ళు

- కోళ్ళు వొడి మరియు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగర్స్ ను అమర్చి షెడ్లను వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి.
- కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటిదాణాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

**పశువులు**

- ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పశువులు, గొర్రెలు మరియు మేకలను నీడలో ఉంచవలెను మరియు తగు విధంగా నీరు మరియు మేతను అందించినట్లయితే పశువుల్లో అధిక ఉష్ణోగ్రతల వలన కలిగే ఒత్తిడి తగ్గుతుంది.
- పొడి మరియు అధిక ఉష్ణోగ్రతల వలన పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండుటకు పాలిచ్చు ఆవులు మరియు గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి